# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 23 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 27 | పేజీలు 08 | వెల : 6/-


# వేతనాలు చెల్లించండి సార్లూ..

- కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన
- కార్మికులు, ఏజన్సీ చర్చలు సఫలం...
- ఈనెల చివరిలో రెండు నెలల వేతనం ఇస్తామని అంగీకారం...
- రెండేళ్లుగా గత ప్రభుత్వం నుండి డబ్బులు లేవు.. ఏజెన్సీ నిర్వాహకులు...
- నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని కార్మికుల డిమాండ్...
- మిషన్ భగీరథ కార్మికుల దీన పరిస్థితిపై టైమ్స్ ఆఫ్ వార్త కథనం..

## భగీరథ కార్మికుల తిప్పలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మిషన్ భగీరథ నీటి శుద్ధి కార్మికులు 24/7 గంటల పాటు ప్రజల దాహార్తిని తీర్చడానికి అహర్నిశలు శ్రమించి పనులు చేస్తున్నా గత 6నేలల నుండి వేతనాలు లేకుండా కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని, ప్రతిసారి వచ్చే ప్రతి అధికారికి వేతనం గురించి వివరించినా ఎలాంటి పురోగతి లభించడం లేదని ముందే అరకొర వేతనాలతో గత్యంతరం లేక మూడు షిఫ్టుల ద్వారా సమయానుసారం పనులు చేసిన దానికి తగ్గ ఫలితం దక్కడం లేదని మిషన్ భగీరథ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక మిషన్ భగీరథను ప్రకటించి 2018లో ఇందల్ వాయి మండల కేంద్రంలో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నళ్ళల ద్వారా నీటిని అందించడానికి ఉమ్మడి జిల్లాలోని మొత్తం ఆరు శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఎస్సార్ ఎస్పి బాల్కొండ జలాల్పూర్ లో 2 జక్రాన్పల్లి మండలంలోని అర్గుల్ లో 1,ఇందల్ వాయి మండల కేంద్రంలో 1, కామారెడ్డి జిల్లాలోని సదాశివ నగర్ మండలంలోని మల్లన్న గుట్ట వద్ద 2 నీటి శుద్ధి నిర్మాణా కేంద్రాలను చేపట్టి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందించాలని లక్ష్యంతో పూర్తి చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 870 గ్రామాలలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందజేస్తున్నారు. రెండు రోజులుగా కార్మికులు సమ్మె చేయడంతో నీటి శుద్ధి కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లకు ఫుల్ స్టాప్ పడింది. ఆయా మండల పరిధిలో ఉన్న పలువురు మిషన్ భగీరథలో కార్మికులుగా చేరారు. దీనిలో నీటిని శుద్ధి చేసే ఆపరేటర్, సరఫరా చేసే ఆపరేటర్, ఫిల్టర్ ఆపరేటర్, క్లోరిన్ ఆపరేటర్లు, గార్డెనర్లు, వాచ్మెన్ లను ఏజెన్సీల ద్వారా నియమించుకున్నారు ప్రతినెల ఆయా ఏజెన్సీల వారు వీరికి వేతనాలు చెల్లించవలసి ఉండగా గత ఐదు ఆరు నెలల నుండి వేతనాలు చెల్లించక ఇబ్బందులకు గురి చేస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే ఆయా నీటి శుద్ధి కేంద్రాలలో రెండు ఏజెన్సీలకు ప్రభుత్వం బాధ్యతలను అప్పగించింది దీనిలో ఒకటి ఐహెచ్ పి, ఇంకొకటి ఎవరెస్ట్ ఏజెన్సీలు ఉన్నాయి. ఆయా ఏజెన్సీల పరిధిలో ఎవరెస్ట్ లో పంపు ఆపరేటర్లు, క్లియర్ వాటర్ పంప్ ఆపరేటర్లు తదితర పేర్లతో కార్మికులుగా చేరారు. ప్రతి ఏటా దీనిలో పనిచేసే కార్మికులకు వీధిగా టార్చ్ లైట్ లు, బూట్లు, వేసుకోటు, ఐడి కార్డులు తదితరవి ఇచ్చేది ఉండగా అది కూడా అందరిని ద్రాక్షగానే మిగిలి పోయిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలో ఉండే పలువురికి వేతనాల గురించి అడిగితే పనిచేస్తే చేయండి లేకపోతే వెళ్లిపోండి అనే సమాధానం ఇస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. ఒక్క ఇందల్ వాయి పంప్ హౌస్ లో దాదాపు 40 మంది వరకు కార్మికులు ఉన్నారు.



ఈ లెక్కన ఎస్సారెస్పీ బాల్కొండ జలాల్పూర్ లో, అర్గుల్, ఇందల్ వాయి, మల్లన్నగుట్టలో రేండోదల నుంచి 300 వందల మంది వరకు కార్మికులు రెయింబవళ్ళు పనులు చేస్తున్నారు. తమకు ఏడాది నుండి పీఎఫ్ డబ్బులు సైతం ఏజెన్సీలు చెల్లించడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రతి నెల తమకు వచ్చి వేతనాల నుండి పీఎఫ్ కు సంబంధించిన డబ్బులు కటింగ్ అవుతున్న ఏజెన్సీ వారే చెల్లించడం లేదని అనుమానాలను వారు వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథలో పనిచేసే కార్మికులకు ఒక్కొక్కరికి ఒకరకంగా వేతనాలను అందజేస్తున్నారు 8000 నుండి మొదలుకొని 20,000 వరకు కార్మికులకు ప్రతి నెల చెల్లింపులు చేస్తుండాలి. ఇదే విషయమై ఒక ఏజెన్సీ మేనేజర్ ను వివరణ కోరగా ప్రభుత్వం నుండి గత రెండేళ్లుగా తమకు డబ్బులు రావడం లేదని, గత కొన్ని నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతుందని త్వరలోనే రెండు నెలల వేతనాలను చెల్లిస్తామన్నారు. పీఎఫ్ డబ్బులు విషయమై వివరణ కోరగా కొందరు గత 8 నెలల క్రితం వచ్చారని ఇంతకుముందు వచ్చిన వారికి చెల్లించడం జరిగిందని సమాధానం ఇచ్చారు. మిషన్ భగీరథ ఏర్పాటు చేసినప్పటి నుండి నేటి వరకు ఏ ఒక్క నెలకు సరైన వేతనం ఇవ్వకుండా నెలల తరబడి వేతనాలను చెల్లించడం లేదని కార్మికులు పేర్కొంటున్నారు ఇకనైనా ప్రతి నెల తమకు వేతనాలు చెల్లిస్తే తమ కుటుంబాలను పోషించుకుంటామని తమకు ఈ ఆధారం లేదని ఈ ఉద్యోగమే తమ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉందని వారన్నారు. ప్రతి కార్మికుడు దీనిపైనే ఆధారపడి ఉన్నాడని భయభ్రాంతులకు గురి చేయడం ఆపాలని వారన్నారు. తమకు వేంటనే వేతనాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ పంప్ హౌస్ లో ఉన్న మోటార్లను బంద్ చేసి మిషన్ భగీరథ పంప్ హౌజ్ వద్ద కార్మికులు రెండవ రోజు ఆందోళన, నిరసన కార్యక్రమం నిర్వహించారు.



గ్రామాలకు రాని త్రాగు నీరు ప్రజలకు తప్పని ఇబ్బందులు..

తమ సమస్యల పరిష్కారానికి గత రెండు రోజులుగా మూట్లన్నీ మూతపడ్డాయి నీటి శుద్ధి కేంద్రం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన నిరసన వ్యక్తం చేశారు రెండు రోజులపాటు గ్రామాలకు వచ్చే త్రాగునీరు కాకపోయేసరికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో కార్మికులు సైతం తమకు ప్రజలకు ఇబ్బందులు గురిచేయడం లక్ష్యం కాదని రెయిన్బోలు కష్టపడుతున్న పనికి తగ్గ వేతనం ఆరు నెలల పాటు ఇవ్వకపోవడంతోనే ఈ నిరసన ఆందోళన చేపట్టామని వారన్నారు. ఇందల్ వాయి మండల కేంద్రంలోని మిషన్ భగీరథ పంప్ హౌజ్ లో దాదాపు 40 మంది కార్మికులు అనునిత్యం వీధులు నిర్వహిస్తారని, ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ఎప్పటికప్పుడు అందజేస్తూ ఉంటామని, ముందే అరకోరా వేతనాలతో కుటుంబాలను గడుపు కుంటున్నామని, ఉన్న అరకోర వేతనాలు కూడా సరైన సమయానికి ఇవ్వడం లేదని,గత 6 నేలలుగా మిషన్ భగీరథలో ఉన్న రెండు ఏజెన్సీ లు కార్మికులకు

మిగతా 7లో..

# బీజేపీతో దేశానికి ముప్పు

- అదానీ వ్యవహారంపై విచారణకు ఈడీకి జంకెందుకు?
- అక్రమాలపై సమాధానం చెప్పకుండా మోడీ పారిపోయారు
- కేసీఆర్ ఎందుకు స్పందించరు..? ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఎందుకు మాట్లాడరు..?
- 16 మంది ప్రధానులు చేసిన అప్పు కంటే మోడీ చేసింది రెండింతలు ఎక్కువే..
- సెబీ చైర్పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలి
- లేదంటే కేంద్రం తక్షణమే ఆమెను తొలగించాలి : ఈడీ ఆఫీస్ వద్ద ధర్నాలో సీఎం రేవంత్రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశానికి బీజేపీ పెను ముప్పుగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ప్రమాదం నుంచి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. దేశాన్ని దోచుకుతింటున్న బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదనీ, ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఈ దోపిడీపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీజేపీకి, బీఆర్ఎస్ అనుకూలంగా ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటు కమిటీ (జేపీసీ) నియామకంపై బీఆర్ఎస్ విధానమేంటో స్పష్టం చేయాలని సీఎం డిమాండ్ చేశారు. సెబీ కుంభకోణంపై బీఆర్ఎస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ఆ పార్టీ విలీనమైతదో, మలినమైతదో తమకు సంబంధం లేదని ఎద్దేవా చేశారు. సెబీ చైర్మన్



రాజీనామా చేయాలనీ, అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం హైదరాబాద్ ఈడీ కార్యాలయం వద్ద టీపీసీసీ పెద్ద ఎత్తున నిరసన చేపట్టింది. గన్పార్క్ నుంచి ఈడీ కార్యాలయానికి ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ అదానీకి లబ్ది చేకూర్చేందుకు అడ్డదారులు తొక్కిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చైర్పర్సన్ మహాకుంభకోణంలో ఇరుక్కుందని చెప్పారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు కేంద్ర బీజేపీ సర్కారుకు జంకెందుకని ప్రశ్నించారు. ఆ కుంభకోణంపై మోడీ లోక్సభలో ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. తక్షణమే సెబీ చైర్ పర్సన్ రాజీనామా చేయాలనీ, లేదంటే కేంద్ర ప్రభుత్వమే ఆమెను తొలగించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు 16 మంది ప్రధానులు చేసిన అప్పు రూ.55 వేల కోట్లు అయితే, పదేండ్లలో ప్రధాని మోడీ చేసిన అప్పు లక్షా 15వేల కోట్లు అని , దీన్ని బట్టి మోడీ రెండింతలు ఎక్కువగా అప్పులు చేశారని వాపోయారు. రాజీవ్గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామంటూ బీఆర్ఎస్

మిగతా 7లో..

## రేవంత్రెడ్డి సొంత ఊర్లో మాఫీ పూర్తయితే

# రాజీనామాకు సిద్ధం

**ఆంక్షలు లేని రుణమాఫీ అమలయ్యేదాక వెంటబడతాం**

**రుణమాఫీ కోసం కాంగ్రెస్ నాయకులను నిలదీయండి : చేవెళ్ల ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని.. రుణమాఫీ, ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్లు, 420 హామీలు అమలు అయ్యే వరకూ వెంటబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీఎం రేవంత్రెడ్డి సొంత ఊరు కొండరెడ్డిపల్లిలోనే పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదని, అయి ఉంటే తన రాజీనామాకు సిద్ధమని సీఎంకు కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ.. గురువారం బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలో నిర్వహించిన ధర్నాలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. మొదట రూ.49వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఆ తర్వాత 31వేలకు తగ్గించి.. ప్రస్తుతం రూ.7,500 కోట్లే చేశారని విమర్శించారు. 70లక్షల మంది అర్హులైన రైతులు ఉంటే.. 20 లక్షల మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఇప్పటి వరకు రైతులకు రైతుభరోసా కూడా వేయలేదన్నారు. ఇదే కేసీఆర్



ప్రభుత్వంలో పంటలు ప్రారంభమయ్యే దశలోనే రైతుబంధు పడేదని తెలిపారు. రుణమాఫీపై రైతులు అధికారులను కాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. ప్రజాస్వామికబద్ధంగా ప్రభుత్వంపై కొట్లాడుతామన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించినందుకే చేవెళ్ల చెల్లెమ్మ సబితమ్మను అవమానించిందని ఆరోపించారు. షాబాద్లో పరిశ్రమలు ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక షాబాద్ కళ తప్పిందని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ ప్రారంభించిన ప్రాజెక్టులను సీఎం రేవంత్రెడ్డి రద్దు చేశారని ఆరోపించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఏమి తీసుకుని కాంగ్రెస్లో

మిగతా 5లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
23-08-2024


## పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వి.రజినీకాంత్



టైమ్స్ ఆఫ్ వార్త-మెండోర

ముక్కాల పోలీస్ స్టేషన్ అధికారిగా వి. రజనీ కాంత్ నూతన పదవి బాధ్యతలు స్వీకరించినారు ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలు సహకరించాలని గతంలో నిర్మల్ జిల్లా కుంటాల(కల్లూరు కుంటాల) ఎస్సైగా పనిచేశారు. గతంలో ఎస్సైగా పనిచేసిన భాస్కర చారి ముక్కాల్ పోలీస్ స్టేషన్ నుండి కల్లూరు కుంటాల స్టేషన్ కు బదిలీపై వెళ్లారు.

## బధిర విద్యార్థులకు వినికిడి యంత్రములు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-మెండోర

ఆర్మూరు మండల పరిధిలోని సీఎస్ఐ కాంపౌండ్ హెచ్ పి డి. చెవిటి మూగ విద్యార్థులకు సుమారు 5 లక్షల ఖర్చుతో హైదరాబాద్ చెందిన ఆశ్రయ ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు వినికిడి యంత్రములు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సంస్థ సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అబ్దుల్ రహీం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్. జయంత్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పాఠశాల మేనేజర్. సువర్ణ కిరిట. ప్రిన్సిపల్ శాంతమూర్తి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా రాజ బహదూర్ వెంకట రామరెడ్డి జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో రాజ బహదూర్ వెంకట రామరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జయంతి వేడుకలలో రాజ బహదూర్ వెంకట రామరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాలకు, రెడ్డి వర్గానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. రెడ్డి వర్గానికి చెందిన పేద విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి ఆదుకున్న మహనీయుడు ఆయన అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, రామిరెడ్డి, కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కన్వీనర్‌గా గంగోని సంతోష్




టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్,బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్ ఆర్మూర్ నియోజకవర్గం బీజేపీ సభ్యత్వ నమోదు కన్వీనర్ గా ఎన్నికయ్యారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం నాపై నమ్మకముంచి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆర్మూర్ నియోజక కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు అధిష్టానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నియోజగవర్గం లోని అన్నిగ్రామాలలో అధ్యధికంగా సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని చేపడతానని అన్నారు. కో కన్వీనర్ గా జష్న అనిలకుమార్ (అడ్వకెట్)ను అధిష్టానం నిర్ణహించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లాసభ్యత్వనమోదు ప్రముఖులు,ఉప్పాల శివరాజ్ కుమార్,నూతుల శ్రీనివాస్ రెడ్డి, సుంకరి రంగన్న, ఉదయ్ గౌడ్,ప్రశాంత్,ఆర్మూర్ నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జిల్లాలో ఫేక్ సంఘాలను ప్రోత్సహించకండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లాలో బోగస్ క్రీడా సంఘాలు వెలువడుతున్నాయని, అటువంటి సంఘాలను నమ్మవద్దని జిల్లా ఒలంపిక్ సంఘము కార్యదర్శి నర్సయ్య అన్నారు. జిల్లా స్థాయి క్రీడలను ఆడకుండా కూడా అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు సర్టిఫికెట్లు ఇస్తున్న సంఘాలను ప్రోత్సహించద్దని చెప్పారు. నిజాంబాద్ జిల్లా ఒలంపిక్ సంఘం నుంచి గుర్తింపు పొంది అఫిలియేషన్ సర్టిఫికెట్ తీసుకున్న సంఘమే అసలైన సంఘమని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో చాలా ఫేక్ సంఘాలు ఏర్పడి పూట గడుపుకునే సంఘాలతో పుట్టుకొస్తున్నాయని చెప్పారు. ఫేక్ సంఘాల ద్వారా అసలైన క్రీడాకాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నిజమాబాద్ జిల్లా టైక్వాండో సంఘానికి అఫిలియేషన్ గుర్తింపును జిల్లా ఒలంపిక్ సంఘము నుంచి వారు అందజేశారు. తైక్వాండో జిల్లా కార్యదర్శి ఒలింపిక్ మెంబర్ మనోజ్ కుమార్ ను వారు అభినందించారు. గ్రామీణ స్థాయి నుంచి టైక్వాండో క్రీడాకారులను ఎలాంటి ఫీజు లేకుండా వారు క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు.

# సామాజిక వివాదాల సత్వర పరిష్కారానికి కమ్యూనిటీ మీడియేటర్లు కృషి

**హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే**

**వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన సీ.జే**

**పైలెట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో అమలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



సామాజిక వివాదాల సత్వర పరిష్కారంలో కమ్యూనిటీ మీడియేటర్లు క్రియాశీలక పాత్ర పోషిస్తారని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆకాంక్షించారు. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో తొలిసారిగా 2021లో కమ్యూనిటీ మీడియేటర్ వ్యవస్థను ప్రవేశపెట్టి సత్ఫలితాలు సాధించడంతో దానిని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా పైలట్ ప్రాజెక్ట్ కింద నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలలో కమ్యూనిటీ మీడియేటర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. వివిధ సామాజిక వర్గాల నుండి కమ్యూనిటీ మీడియేటర్లుగా ఎంపిక చేసిన వారికి గురువారం నిజామాబాద్ జిల్లా కోర్టు సముదాయంలోని లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు ప్రారం భించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24 వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణ తరగతులను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే లాంఛనంగా ప్రారంభించగా, హైకోర్టు న్యాయమూర్తులు సుజోయ్ పాల్, కె. సురేందర్, జె. శ్రీనివాస్ రావు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే మాట్లాడుతూ.., సా మాజిక వివాదాలు, కుటుంబ తగాదాలు వంటి వాటిని కమ్యూనిటీ మీడియేటర్లు (వాలంటీర్లు) మధ్యవర్తిత్వం ద్వారా ఇరు వర్గాలకు ఆ మోదయోగ్యమైన రీతిలో ప రిష్కరించేందుకు కృషి చే యడం జరు గుతుందన్నా రు. దీనివల్ల సామాజిక వి వాదాలు క్షేత్రస్థాయిలోనే సత్వరం పరిష్కరమ య్యేందుకు ఆస్కారం ఉంటుం దని అన్నారు. తద్వారా అనవసర ఖర్చుతో పాటు, సమయం వృధా కాకుండా అరికట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనేందుకు కూడా ఈ వ్యవస్థ దోహదపడుతుందని అన్నారు. శిక్షణ పొందిన వాలంటీర్లు తమతమ ప్రాంతాలలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసుకుని, పరస్పరం ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులను శ్రద్ధగా ఆకళింపు చేసుకుని, సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని, ప్రయోగాత్మకంగా అమలులోకి తెస్తున్న ఈ కార్యక్రమం సత్ఫలితాలు అందించేలా అంకితభావంతో కృషి చేయాలని కమ్యూనిటీ మీడియేటర్లకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ రిసోర్స్ పర్సన్, రిటైర్డ్ సెషన్స్ జడ్జి మొహమ్మద్ షమీమ్, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరీ, నిజామాబాద్ జిల్లా సెషన్స్ జడ్జి సునీతా కుంచాల, కామారెడ్డి సెషన్స్ జడ్జి వి.ఆర్.ఆర్.వరప్రసాద్, నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, న్యాయాధికారులు, రెండు జిల్లాలకు చెందిన కమ్యూనిటీ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**బీఆర్ఎస్ నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రైతు రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులందరికీ రుణ మాఫీ వర్తింప చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ లు మాట్లాడుతూ రుణ మాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ మేలు జరిగేలా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అరవై శాతం రైతులకు రుణ మాఫీ కాలేదని, రుణమాఫి పై ఎదురు చూసిన రైతులకు నిరాశ పరిచే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని మండిపడ్డారు. ఎటువంటి షరతులు లేకుండా రుణ మాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ బేంజర్ గంగారాం, నాయకులు నక్క లింగారెడ్డి, పెర్క రామకృష్ణ, రవిశంకర్ గౌడ్, నరేంద్ర బాబు, సంజు పటేల్, గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏయంసి ప్రమాణ స్వీకార మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా అంకు సంధ్య దాము, వైస్ చైర్మన్ గా చీల శంకర్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీ మాజీ అధ్యక్షులు గడుగు గంగాధర్ లతో కలిసి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. నూతన పాలక వర్గానికి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గం రైతులకు సేవలు అందిస్తూ మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రతి రైతుకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు లేని వారికి కూడా మాఫీ అందుతుందన్నారు. ఎలాంటి ఆందోళనలకు గురి కావద్దని మాఫీ కానీ రైతులకు భరోసానిచ్చారు. నిజాం చక్కర కర్మాగారన్ని తెరిపిస్తామనిఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పునఃరుద్దరిస్తామని స్పష్టం చేశారు. రైతులకు అధిక దిగుబడి సాధించే విధంగా నూతన వంగడాలను అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భాదిత కుటుంబీకులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, పట్టణ అధ్యక్షులు పాషా, ఏయంసి సెక్రటరీ రామ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలిస్తే జైలుకే .. వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్

వాహనదారులు మైనర్లకు వాహనాలిస్తే జైలుకే అని, దానీతో పాటు పెద్దమొత్తంలో జరిమానాలు విధించబడుతాయని హెడ్ కానిస్టేబుల్ అడెళ్ళు అన్నారు. ప్రతి ద్వీచక్ర వాహనం నడిపే ప్రతిఒకరు హెల్మెట్ ను తప్పక ధరించాలని, మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ అదేను సారం మాక్లూర్ కేంద్రములో , గురువారం, వాహనదారులకు హెల్మెట్ ధరించడం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంటపెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పక వాడాలని, సరైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు.వాహనదారులు హెల్మెట్ ధరించుకొని తమ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ భారం కాదని అది మన బాధ్యత అని తెలిపారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లు ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమములో వీరితోపాటు కానిస్టేబుల్ విజయ్ బాబు పాల్గొన్నారు.

## ఎటువంటి సభ్యత్వం లేని వారు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు



**మూడవ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘంపై వస్తున్న ప్రచారాలు అవాస్తవం**

**సంఘంలో సభ్యత్వం లేని వారు అధికారులకు ఫిర్యాదు చేసే హక్కు ఎక్కడిది...?**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని 3వ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘంపై పలువురు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని భవానీ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం నగరంలోని కేసీఆర్ కాలనీలో భవానీ గీత కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా మా మూడవ కల్లు డిపోపై కొందరు అసత్య ప్రచారం చేస్తూ, సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తమ డిపోలో 63 మంది ట్యాపర్లు, 400కు పైగా సభ్యులు ఉన్నారని అన్నారు. వీరందరికీ ట్యాపర్లకు సంవత్సరానికి లక్ష చొప్పున, నాన్ ట్యాపర్లకు సంవత్సరానికి రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తున్నామన్నారు. మా సంఘం బలోపేతంగా, ఐక్యంగా ఉందని లేనిపోని ఆరోపణలు చేస్తూ మా సంఘాన్ని, సంఘ సభ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మా సంఘంలో ఎలాంటి సభ్యత్వం లేని వ్యక్తులు బురదజల్లే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంఘంలో ఏ సభ్యునికైనా సమస్య ఎదురైతే సంఘం దృష్టికి తీసుకురావాలన్నది మా బైలాస్ లో రాసుకున్నామని, బైలా ప్రకారమే సంఘాన్ని కొనసాగిస్తూ, గత ఎనిమిదేళ్లుగా సంఘాన్ని బలోపేతం చేస్తూ, నిజామాబాద్ లో స్థిర పడ్డ వారికి కొత్త వారిని కూడా సభ్యత్వం ఇస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఏ. శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి వివిఎల్ఎన్ గౌడ్, డైరెక్టర్లు శ్యామ్, రాజగౌడ్, ట్యాపర్ సాయ గౌడ్, డిపో డైరెక్టర్లు శ్యాంసుందర్ గౌడ్, ట్యాపార్లు తిరుమలేష్ గౌడ్, లాలా గౌడ్, లక్ష్మణ్ గౌడ్, రాజ గౌడ్, సుభాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (23-08-24)MAA_times of varha main (13-2).qxd 8/23/2024 6:25 AM Page 3



# మాట ఇచ్చారు.. వాయిదా వేస్తున్నారు





**ఇంతవరకు ఇచ్చిన రుణమాఫీలో సీఎం, ఆర్థిక మంత్రికే క్లారిటీ లేదు**

**షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి**

**మాయమాటలతో అన్నదాతలకు కుచ్చుటోపి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**తెలంగాణ దేవుళ్లపై ఒట్లు వేసి అభాసుపాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న రైతన్నలను ఆదుకోవాలి**

**నిజామాబాద్ అర్బన్ మాజీ శాసన సభ్యుడు గణేష్ బిగాల**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ ఇస్తానని ఓట్ల కోసం రైతులను మభ్య పెట్టిన ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పి వాయిదాల మీద వాయిదాలు వేస్తూనే ఉన్నారని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద రైతు ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో మాయ చేసి అన్నదాతల ఆగ్రహాన్ని తెల్లార్చుడానికి మంత్రులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమయ్యాయన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ జరగలేదంటూ బ్యాంకుల మీదికి తోసేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న తొలి సంతకం రుణమాఫీ మీద చేస్తానని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను మార్చారని అన్నారు. అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల కోసం ఓట్లు దండుకోవడానికి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయాల మీద ఒట్లు వేసి ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. తీరా గెలిచిన తర్వాత షరతులతో రుణమాఫీ చేసి రైతుల మనోభావాలతో ఆడుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. అయితే డిసెంబర్ లో చెప్పింది రూ. 49 వేల కోట్లు, జనవరి వచ్చేసరికి రూ. 40 వేల కోట్లు, జూలై నాటికి రూ. 31 వేల కోట్లు, చివరికి బడ్జెట్లో ఇచ్చింది రూ. 26 వేల కోట్లు అని కుదించుకుంటూ చివరకు చెప్పింది రూ . 17 వేల కోట్లు తీరా రుణమాఫీ అయింది రూ.7500ల కోట్లు అని అన్నారు. 41.78 లక్షల మంది రైతులు ఉంటే 22 లక్షల మందికి రుణమాఫీ అయిందని వివరించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి అంతే రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని తెలిపారు. దేవుళ్లను కూడా వదలకుండా ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. 6 గ్యారంటీలు అట్టకెక్కిపోయాక రైతు రుణమాఫీ తుంగలో తొక్కి రైతులకు అన్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.

సెక్రటేరియట్ వద్ద తెలంగా ణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించగా ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతిపాదనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామ్ కిషన్ రావు, నగర అధ్యక్ష కార్యదర్శుడు సిర్ప రాజు, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, రవిచందర్, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎనగందుల మురళి, చింతకాయల రాజు, ఎండల ప్రసాద్, శివ, నవీన్ ఇక్బాల్, రహీం ఖురేషి, మాకు రవి, నీలగిరి రాజు, మంజుల యాదవ్, జుంబరాతి గంగామణి పాల్గొన్నారు.

## ఎడపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన... ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రుణమాఫీపై బీఆర్ఎస్ ఆందోళన బాట పట్టింది.కాంగ్రెస్ ప్రధాన హామీపై మాట తప్పిందంటూ బిఅరెస్ నాయకులు దుయ్యబట్టారు. బేషరతుగా అర్హులందరికీ రూ. 2లక్షలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ పిలుపు మేరకు సీఎం రేవంత్‌రెడ్డి చేసిన మోసాన్ని ఎండగడుతూ ఎడపల్లి మండల కేంద్రంలో బిఅరెస్ శ్రేణులు నిరసనలు నిర్వహించి ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం ర్యాలీగా వచ్చి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి తహసీల్దార్ ధన్వాల్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేరెడి శ్రీరాం లు మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసానికి రైతులు అందరూ గలం ఎత్తాల్సిన అవసరం ఉందని కోరారు.రుణమాఫీ అవ్వక ఎక్కడ పోవాలో రైతులకు అర్థం కావడం లేదని,రుణమాఫీ చేయడానికి చేతకాక దరఖాస్తులు అంటున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన420 హామీలను అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందని అన్నారు. ఆగస్ట్ నెల చివరికి చేరుకున్నా రైతు బందు ఇవ్వలేదన్నారు. పూర్తి రుణమాఫీ చేయకుండా బ్యాంకర్లపై ఆరోపణలు మోపుతున్నారని, ఆధార్ లింక్ లేదని, రేషన్ కార్డుల లింకులనే సాకులతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు బాబా, పద్మముత్తన్న,వనజనాగరాజు,శ్రీనివాస్, గంగారం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మృతి పట్ల ఇందూరు వినియోగదారుల సమాఖ్య ప్రగాఢ సంతాపం

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన సమాఖ్య బృందం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన చిన్నారి అనన్య కు ఇందూరు వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం తెలిపారు. మున్సిపల్ సేవల్లో లోపం వినియోగదారుల రక్షణ చట్టం 2019 లోకి వస్తుందని, తాజాగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆనంద్ నగర్ కాలనీ కాలువలో పడి మరణించిన అనన్య సంఘటనకు నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ భాధ్యత వహించాలని సంఘటన స్థలాన్ని ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్, సందు ప్రవీణ్ అన్నారు. నగరంలోని కాలువల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా మృతి అనన్య కుటుంబ సభ్యుల మానసిక వేదనకు పరిహారంగా మునిసిపల్ కార్పొరేషన్ రూ.50 లక్షలు చెల్లించాలని వినియోగదారులు ప్రతినిధులు డిమాండ్ చేశారు. లేనట్లయితే భాదిత కుటుంబ సభ్యుల తరపున వినియోగదారుల కమీషన్ ( కోర్టు ) ఫిర్యాదు దాఖలు చేయనున్నట్లు ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ప్రతినిధులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, వి. యన్.వర్మ, గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్, రవి కుమార్ తెలిపారు.

## జిల్లా స్థాయి యోగాసనా పోటీలకు విశేష స్పందన



**పోటీలను ప్రారంభోత్సవం చేసిన జిల్లా అధ్యక్షురాలు ఐశ్వర్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

యోగ అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలకు విశేష స్పందన లభించింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఐశ్వర్య కాలే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రద్యులను చేసి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాసనాలు దినచర్యలో ఒక భాగంగా అలవర్చుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆమె సూచించారు. వయసుతో నిమిత్తం లేకుండా ఏ వయసు వారైనా యోగ సాధన చేయవచ్చని తెలిపారు. నేటి సాంకేతిక యుగంలో విధి నిర్వహణకే పరిమితమై యాంత్రిక జీవన విధానంలో జీవిస్తున్న ఎంతోమంది ఎన్నో ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వాటి నుంచి ఉపశమనం పొందేందుకు యోగ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్యార్థి దశ నుంచే పిల్లలను యోగా సాధనకు ప్రోత్సహించాలని తల్లిదండ్రులను, విద్యాసంస్థల యాజమాన్యాలను ఆమె కోరారు. ఇందులో భాగంగా 12 వయో పరిమితుల కేటగిరీలలో సుమారు 200 మందికి పైగా బాలురు, 250 మందికి పైగా బాలికల విభాగంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్, అసోసియేషన్ బాధ్యులు ప్రవీణ్ కుమార్, వొజ్జాల రణదీష్ శర్మ, యోగ శిక్షకులుపాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలి

**ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ కు వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు విడతలుగా రుణమాఫీ చేసిన చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని దీనివల్ల ఎంతో మంది రైతులు ఆవేదనలకు గురవుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ వెంటనే చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు. రుణమాఫీ కానీ యెడల రైతులందరితో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని జిల్లా అధ్యక్షులు మహిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్, జిల్లా నాయకులు ప్రేమ్, స్వామి, ప్రశాంత్, కిరణ్ (దుబాయ్ ఇంచార్జ్) మురళి, రమేష్, మైపాల్, భూమేష్, ఆత్మ గౌరవ్, ప్రవీణ్, కిషన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో అధికారుల ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తుందని, ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ కేంద్రమైన చెన్నూరు పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్, బిఆర్ఎస్ నాయకులు, రైతులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రకటించిన రైతు రుణమాఫీ పెద్ద మోసమని, అది పూర్తి చేశామని చెప్పుకుంటున్న రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా భోగస్ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మాట ఇచ్చి చేసిన అతి పెద్ద మోసం రైతు రుణమాఫీ అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతు రుణమాఫీ 40 వేల కోట్లు రుణమాఫీ చేస్తానని చెప్పిందని, ఎస్ఎల్బీసీ లో 49 వేల 500 కోట్లు అని చెప్పి, క్యాబినెట్ లో 31 వేల కోట్లు తెలిపి, బడ్జెట్లో 26 వేల కోట్లు అని చెప్పి, ప్రకటించింది మాత్రం 17,900 కోట్లు మాత్రమే అని తెలిపారు. కాగా ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం 7500 కోట్లే అని, కానీ ముందు చెప్పిన రైతుల లెక్క 47 లక్షల అయితే ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించినట్లుగా చేసిన రుణ మాఫీ 17934 కోట్లు కాగా లబ్ధి చేకూరింది కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే అని వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి సారి చేసిన లక్ష రూపాయల రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు, 17 కోట్ల రూపాయలు మాఫీ జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు లక్ష వరకు రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు అయినప్పుడు, రెండు లక్షల మాఫీకి 18 కోట్లు మాత్రమేనని, దీంతోనే కాంగ్రెస్ చేసిన మోసం స్పష్టమవుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ, రైతుబంధు ద్వారా లక్ష రెండు వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో వేసిందని గుర్తు చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, మూడు విడతల్లో రుణమాఫీ చేసి మమ అనిపించారని, దానికి సైతం అడ్డమైన షరతులు, ఆంక్షలు విధించారని ఘాటుగా విమర్శించారు. రేషన్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగం, ఐటి, పాస్ బుక్ లో పేర్లు లేవంటూ, కుంటి సాకులతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ, కొర్రీలు, కోతులు పెట్టి, అన్నదాతల నిండా ముంచిందని ఆరోపించారు. అర్హులైన రైతుల్లో పావు శాతం మందికి సైతం రుణమాఫీ కాలేదని, 75 శాతం మందికి ఎగ్గొట్టి, అరాకొరగా చేసిన రుణ మాఫీని గొప్పగా చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతరని నిదర్శనం అని విమర్శించారు. సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో లక్షలాది మంది రైతులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళన మొదలుపెట్టారని, బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగి తిరిగి రైతులు మొరపెట్టుకుంటున్నా, పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. డెడ్ లైన్లు , అడ్డగోలు మాటలతో రుణమాఫీ ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 9న ఏకకాలం రెండు లక్షల రూపాయలు చేస్తామని చెప్పి, కేవలం 17934 కోట్ల రూపాయలతో 22 లక్షల 37, వేల 848 రైతులకు మాత్రమే రుణ మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. లక్షల మంది రైతులు ఆందోళనలో ఉంటే, కాంగ్రెస్ పార్టీ సంబరాలు చేసుకుంటుందని, రైతు భరోసాని ఎగ్గొట్టి, రైతు రుణమాఫీ పేరుట చేసిన కాంగ్రెస్ పార్టీ చేసిన డ్రామాలు విఫలమయ్యాయన్నారు. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతులు తిరగబడ్డానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ మొత్తం అయిందంటూ ఒకవైపు ప్రగల్బాల్ పలుకుతుంటే, మరోవైపు మంత్రులు మాత్రం రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదంటూ, ఇంకా ఇంకా కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు లక్షల రుణం మాఫీ అయ్యిందని అని తెలుపగా, సాంకేతిక కారణాలతో పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారని, ఇంకో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 12 వేల కోట్ల రూపాయలు ఇంకా రైతుల ఖాతాలో వేయాల్సి ఉందని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రైతు ఖాతాలో 7500 కోట్లు మాత్రమే జమ అయ్యాయని అంటూ ఒక్క మంత్రి ఒక్కోరకంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కలోనే ఇంత తేడా ఉంటే, అసలు ఈ ప్రభుత్వానికి ఎంత రుణ మాఫీ అయిందో తెలుసా అని ప్రశ్నించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అయ్యేదాకా పోరాటం ఆపేది లేదని, కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తామని తెలిపారు. అదే విధంగా తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తూ చెన్నూరు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ధర్నా అనంతరం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ చెన్నూరు మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (23-08-24)MAA_times of varha main (13-2).qxd 8/23/2024 6:25 AM Page 4



## రుణమాఫీ పేరుతో రేవంత్ సర్కార్ మోసం



టైమ్స్ అఫ్ వార్త-మెండోర

100% రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని టిఆర్ఎస్ ప్రెసిడెంట్ మాజీ చైర్మన్ నాగంపేట్ శేఖర్ రెడ్డి డిమాండ్. రైతులకు 100% రుణమాఫీ చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజలను ఆ దేవులను మోసం చేశారు అని మాజీ చైర్మన్ భాగంపేట శేఖర్ రెడ్డి విమర్శించారు రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్. బి ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పోచంపాడు చౌరస్తాలో ధర్నా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు వరకు కేవలం పావుల వంతు కూడా రుణమాఫీ చేయలేదన్నారు ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు అనే మాట ఎత్తడం లేదన్నారు ఆగస్టు 15లోగా రైతులకు వంద శాతం రుణమాఫీ చేస్తారని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజల్ని మోసం చేస్తున్నారని అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ధర్నాలో మండలం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు మాజీలు ఎంపీపీ. కమలాకర్. జడ్పి టిసి తలారి గంగాధర్. మండల వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గౌడ్ కోఆప్షన్ సభ్యులు బాబా. మాజీ ఎంపీటీసీలు దేవేందర్. మండల్ గ్రామా. మాజీ సర్పంచులు.గంగారెడ్డి(బుసపూర్) రాజారెడ్డి (మెండోరా) సాయన్న. మహేందర్ (నెహ్రూ నగర్. గంగారెడ్డి వెల్కటూర్. సాగర్ గౌడ్. నరేష్. నాగుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది





**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం భవనం ముందు మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నిరంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలనే సంకల్పంతో ఉందని అన్నారు. మహిళలు అభ్యుదయ వాదులని,కుటుంబాలను నెట్టుకొని రావడంలో,కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పాడి పశువులను, జీవాలను పెంచడంలో రుణాలను అందజేస్తామన్నారు. కుట్టు శిక్షణకు మిషన్లు అందజేస్తామన్నారు.మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని,మహిళలు కూడా తమ కుటుంబాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రుణమాఫీ వర్తింప చేస్తామన్నారు. ప్రభుత్వంపై విపక్షాలు విషం చిమ్ముతున్నాయని,రైతు రుణమాఫీ జరగలేదంటూ ఆరోపణలు చేస్తున్నారని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ థాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, జడ్పి మాజీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్,నాయకులు బిల్లా రామ్మోహన్, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయుడు,అమానుల్లా ఖాన్, కాజా,తదితరులు కాంగ్రెస్ శ్రేణులు, ఉన్నారు.

## ప్రభుత్వ వ్యవసాయ సలహాదారునిగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బిఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలను వినియోగించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారునిగా క్యాబినెట్ హోదాతో ప్రభుత్వం జీవో జారీ చేసింది.కాగ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం తాడ్కోల్ గ్రామములో రెడ్డి సంఘంలో కాంగ్రెస్ యువజన నాయకుడు అందేరమేష్ వివాహంలో గురువారం పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేక్ , బ్లాక్ అధ్యక్షులు అసద్ , గోపాల్ రెడ్డి , గంగుల గంగారాం , అఫ్రోజ్ , షాహబ్ , డైరెక్టర్ సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## లారీ ట్రాన్స్ పోర్ట్ సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణ కేంద్రంలో నూతన లారీ ట్రాన్స్ పోర్ట్ సర్వీసు ప్రారంభంలో పాల్గొన్న తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేక్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్, మండల అధ్యక్షులు శంకర్ ,శ్రీను సెట్ , షాహబ్ ,మన్నన్ , సాయిలు , దొంతురాం కశీరం , బోడా బాస్కర్, పాల్గొన్నారు

## సాయిలు టీ పాయింట్‌లో టీ తాగుతున్నారా తస్మాత్ జాగ్రత్త!

**అన్ని సాయిలు టీ పాయింట్ లలో ఒకే రుచి పై అనుమానాలు**

**ఏదైనా పదార్థం కలుపుతున్నారా అంటూ ఆరోపణలు**

**అధికారులు వచ్చి శాంపిల్లు సేకరించినా ఇప్పటివరకు ఫలితాలు వెలువడని వైనం**




టైమ్స్ అఫ్ వార్త-బాన్సువాడ

ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఆయా మండల కేంద్రాలలో బ్రాంచ్లను ప్రారంభిస్తూ, ఒకే రకమైన రుచులతో ప్రజల్లో అనేక అనుమానాలను రేకెత్తిస్తుంది ఈ సాయిలు టీ పాయింట్. దీనిపై అనేక ఆరోపణ రావడంతో సంబంధిత అధికారులు శాంపిళ్లను సైతం సేకరించారు. ఇప్పటివరకు దానికి సంబంధించిన ఇలాంటి వివరాలు బయటకు రాకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు అమ్యామ్యాలకు ఆశపడి ఈ విషయంపై బయటకు బొక్కకుండా లో లోపల సెట్ చేసుకున్నట్లు సమాచారం. సాయిలు టీ పాయింట్ లో పలువురు టీ కి బానిసలు అవుతున్నారని తెలుస్తుంది. తాడుకుల్ సమీపంలోని ఈ పాయింట్ ఒక విద్యా కేంద్రానికి సమీపంలో ఉండడంతో విద్యార్థులు చాయిలు తాగడం, సిగరెట్లు తాగుతూ అన్నం కు దూరమవుతున్నారని, ఈ టీ పాయింట్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ సాయిలు టీ పాయింట్లలో ఏం జరుగుతుందో సంబంధిత అధికారులు ప్రత్యేక టీం ద్వారా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అసలు వాస్తవాలు బహిర్గతం చేయాలని, విద్యార్థులు, ప్రజల భవిష్యత్తు, ఆరోగ్యం నాశనం కాకుండా చూడాలని బాన్సువాడ పట్టణంతో పాటు, పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## రెసిడెన్షియల్ విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ



**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ విద్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరిచే గది, విద్యార్థుల డార్మెటరీ, విద్యార్థులకు భోజన సౌకర్యం, క్లాస్ రూమ్స్ పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. భవిష్యత్తు విద్యార్థులు చినంతనం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదువుకోవాలని సూచించారు. 5 నుండి 9వ తరగతి వరకు ఇక్కడ బాలురకు విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ఫ్లోరింగ్, మంచినీటి ట్యాంక్, ఆర్వో ప్లాంట్, ప్రహరీ, కంప్యూటర్ లాబ్, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు క్రమం తప్పక విద్యా ర్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించే విధానంగా అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు, సిబ్బంది ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్




టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం, కొయ్యగుట్ట, గ్రామాలలోని గురుకుల బాలికల పాఠశాలలో గురువారం "నాటుదాం ఒక మొక్క అమ్మ పేరున" కార్యక్రమం నిర్వహించారు. బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బషీరుద్దీన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నార

## దాతృత్వాన్ని చాటుకున్న ప్రముఖ వ్యాపారవేత మొహరీల్ శ్రీనివాసరావు



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

ఆపద వచ్చిందని తెలియగానే అక్కడ ప్రత్యక్షమై వ్యక్తి బాన్సువాడ పట్టణ కేంద్రంలో గల ప్రముఖ వ్యాపారవేత్త మొహ రిల్ శ్రీనివాసరావు .ఆయన తన దాతృత్వాన్ని మరోమారు చాటుకున్నారు. బాన్సువాడ పట్టణానికి చెందిన బీసీ విద్యార్థి సంఘం నాయకుడు జి. ప్రవీణ్ గౌడ్ లివర్, కిడ్నీ, సమస్యలతో పోరాడుతూ ఆసుపత్రిలో గత కొంతకాలంగా చికిత్స పొందుతున్నాడు .సోషల్ మీడియాలోనూ, వివిధ పత్రికల్లో వచ్చిన కథనాల కు స్పందించి ఆయన 50 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకి అందించారు. గతంలోనూ కరోనా మహమ్మారి ప్రబలుతున్న సమయంలో బాన్సువాడ నియోజకవర్గం నుండి హైదరాబాద్ చికిత్స కోసం వెళ్లిన పలువురుని ఆదుకొని ఆయన సేవా గుణాన్ని ప్రదర్శించారు. అన్నా అని పిలవగానే ప్రత్యక్షమవుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. వారి సేవ గుణం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘు మారెడ్డిని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాము ఏసు ,వెంగళం పాండురంగా చారి ఎంపీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో రాజకీయ పరిస్థితుల గురించి, గ్రామాల అభివృద్ధి గురించి చర్చించారు.

TIMES OF VARTHA (23-08-24)MAA_times of varha main (13-2).qxd 8/23/2024 6:25 AM Page 5



# మెదక్, నర్సాపూర్, పోచారం అడవుల పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

తెలంగాణ పర్యావరణ ,పర్యాటక కార్యకలాపాలు మరియు ప్రకృతి శిబిరాలు. అద్భుత ప్రతిభా పాటవాలు నేర్పిస్తాయి. యునైటెడ్ స్టేట్స్ నుండి ఒక ప్రతినిధి బృందం మిస్టర్ పాల్ గ్రోవ్, క్లర్క్, సెనేట్ అప్రాప్రియేషన్స్ కమిటీ కొనియాడారు. మెదక్ జిల్లా నర్సాపూర్, పోచారం, మెదక్ అడవుల పరిశీలన గురువారం మెదక్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి నర్సాపూర్, పోచారం, మెదక్ అడవులను, పరిశీలన చేసి, డైగ్రో ఫారెస్ట్రీ, ఫారెస్ట్ యాక్టివిటీస్, ప్లాంటేషన్ యాక్టివిటీస్, టూరిజం యాక్టివిటీస్ సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పర్యావరణ, పర్యాటక, అడవి తోటల కార్యకలాపాలు ప్రకృతి సంపద అద్భుత ప్రతిభను చూపిస్తాయని ప్రకృతి సంపద సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకులను ఆకర్షిస్తాయని కొనియాడారు.అర్బన్ ఫారెస్ట్ పార్క్ అర్థం చేసుకోవడానికి యావరణ , పర్యాటక కార్యకలాపాలు మరియు ప్రకృతి శిబిరాలు.అడవులు, అడవి గురించి అటవీ అగ్ని వంటి నిర్వహణ కార్యకలాపాలు గైని సాయిలు, రీజనల్ డైరెక్టర్ – తెలంగాణ జట్టులో భాగమై సుదీర్ఘంగా . మెదక్ జిల్లా అటవీ సంపద గురించి వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తో కమిటీ సభ్యులు సమావేశమై మెదక్ జిల్లా క్షేత్రస్థాయిలో అటవీ కార్యకలాపాలు, ప్లాంటేషన్ టూరిజం అన్ని అంశాలలో ప్రథమంగా ఉందని కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవుల పునరుద్ధరణ అగ్ని ప్రమాదాల నిరోధించడం అడవులను పెంచడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అటవీ వనరులు ప్రధానోపాత్ర పోషిస్తున్నాయని పర్యావరణ పరిరక్షణకు గ్రామీణ పేదల జీవనోపాధికి ఉపయోగపడుతున్నాయని వివరించారు.ఈ పర్యటనలో పాల్ రాడెమాకర్, రాష్ట్రం , డిపార్ట్మెంట్ సెనేట్ మరియు మార్క్ తెగేన్ఫల్డట్ , డైరెక్టర్ జనరల్ డెవలప్మెంట్ కార్యాలయం, ఊసైడ్ ఇండియా . వర్గీస్ పాల్, . సి . శర్వణన్, ఐఫస్ . చీఫ్ కన్జర్వేటర్,డిప్యూటీ డైరెక్టర్, జనరల్ డెవలప్మెంట్ ఆఫీస్ ఊసైడ్ ఇండియా మరియు ఫారెస్ట్ –ప్లస్ బృందం డాక్టర్ ఉజ్వల్ ప్రధాన్, పార్టీ చీఫ్, ఆశిష్ రాజ్. పార్టీ డిప్యూటీ చీఫ్, మరియు . గైని సాయిలు, రీజనల్ డైరెక్టర్ – తెలంగాణ,డాక్టర్ ఉజ్వల్ ప్రధాన్, పార్టీ చీఫ్,పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన కార్యాలయంలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**చిరంజీవి సినిమాలే కాకుండా రక్తదానం నేత్రదానం ద్వారా ఎంతో మందికి జీవితాన్ని ప్రసాదించారు : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జనసేన పార్టీ కార్యాలయంలో కేపిహెచ్ బి ఫిఫ్త్ ఫేస్ ఆఫీస్ దగ్గర డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న మెగా అభిమానులు జన సైనికులు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చిరంజీవి సినిమాలే కాకుండా రక్తదానం నేత్రదానం ద్వారా ఎంతో మందికి జీవితాన్ని ప్రసాదించారు అని తెలిపారు. ఐ అండ్ బ్లడ్ బ్యాంకు ద్వారా సమాజానికి ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసైనికులు వీర మహిళలు మెగా అభిమానులు పాల్గొన్నారు.

## బ్లూ కోల్ట్ పోలీసుల ఔదార్యం



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలో బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది ఫిట్స్ వచ్చిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి, ఔదార్యం చాటారు. పట్టణంలో గురువారం యూనియన్ బ్యాంక్ సమీపంలో యువకుడికి ఫిట్స్ వచ్చి పడిపోవడంతో అటువైపుగా వెళ్తున్న బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది ఈదునూరి సురేందర్, సిహెచ్ వెంకటేశ్వర్లు యువకునికి ప్రథమ చికిత్స అందించి, ప్రాణాపాయం నుండి రక్షించారు. అనంతరం యువకున్ని ఆతని సంబంధీకులకు అప్పగించారు. ఈ సందర్భంగా బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బందిని పలువురు అభినందించారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి





టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

విషజ్వరాలు ప్రబలకుండా పాఠశాలలో పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా పాఠశాల తరగతి గదులు, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా, లేదా, అంశాన్ని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, వంట గది పరిశుభ్రతను తనిఖీ చూసి, సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేశారు. అదేవిధంగా అనుబంధ వసతి గృహాన్ని సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వంటలు పరిశుభ్ర వాతావరణంలో చేయాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని అందుగులపేట, బొక్కల గట్ట గ్రామపంచాయతీలలో నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద ఉన్న కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. బొక్కలు కుట్టడం నిర్వహించిన కార్యక్రమానికి రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, సిబ్బంది, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్

**మొబైల్ యాప్ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

గురువారం మెదక్ విద్యుత్ కాలనీలో క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) మొబైల్ యాప్ పనితీరును జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ప్రాసెస్ లో భాగంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ అమలు చేయాలన్నారు క్షేత్రస్థాయి పరిశీలన మొబైల్ యాప్ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులకు దరఖాస్తులు ప్రాసెస్ చేసే విధానం ప్రభుత్వ నిర్దేశించిన మూడు నెలల గడువులోపు ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ రోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిఎల్పిఓలకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం అవగాహన చేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్ డి ఎల్ పి ఓ లు ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

**కృషితో నాస్తి దుర్భిక్షానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం : జయ కుమార్ గుప్తా**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయ కుమార్ గుప్తా కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జయకుమార్ గుప్తా మాట్లాడుతూ కృషితో నాస్తి దుర్భిక్షం అనే పదానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం అన్నారు. చలనచిత్రంతో పాటుగా ప్రతి రంగంలో తనను అభిమానించే అభిమానుల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతూనే ఉంది. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది స్వయం శక్తి ,స్వయం ఉపాధితో రాణిస్తున్నారు . రానున్న రోజుల్లో ప్రేక్షకులకు ఆనందం పంచే చిత్రాలతో పాటుగా సందేశాత్మక చిత్రాల్లో నటించాలంటూ జయ కుమార్ తన ఆకాంక్షను తెలియజేశారు. కార్యక్రమంలో మెగా ఫాన్స్ కోహిర్ నాగరాజు యాదవ్ , బాలగోని నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖండ్గాం, కల్దుర్కి లలో ఇసుక క్వారీల ఏర్పాటుకు సర్వే

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఇసుక పాలసి లో భాగంగా బోధన్ మండల సరిహద్దు లోని మంజీరా నదిలో ఇసుక క్వారీల ఏర్పాటుకు ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఇందులో భాగంగా మండలంలోని ఖండ్గాం, కల్దుర్కి గ్రామాల సరిహద్దులలో ఇసుక తవ్వకాలకు పరిశీలనలు జరిపారు. జిల్లా ఖనిజభివృది సంస్థ, రెవెన్యూ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. ఇసుక లభ్యత సరిహద్దులు వంటి అంశాలపై సర్వే నిర్వహించారు. ఖండ్గాం లో ప్రభుత్వ క్వారీ నీ కల్దుర్కి లో ప్రైవేటు వ్యక్తుల భూమిలో సర్వే నిర్వహించారు.

## రాజీనామాకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)..

చేరారో చెప్పాలని, ఎమ్మెల్యేను ప్రజలు ప్రశ్నించాలన్నారు. బీఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి అని, రైతుల పక్షాన నిరంతరం పోరాడుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహమూద్ అలీ, ఎమ్మెల్సీ శంబీపూరి రాజు, శాసన మండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్తోపాటు పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు.

## మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణ మున్సిపాలిటీ పరిదిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఆకస్మికంగా పర్యటించి, తనిఖీలు నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్న ఆయన ముందుగా మున్సిపాలిటీ కార్యాలయం సమావేశం నిర్వహించి, పలు అంశాలపై సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలోని ప్రజాపాలన సహాయ కేంద్రాన్ని పరిశీలించి, సిబ్బందికి తగు సలహాలు సూచనలు జారీ చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్లు 1,2 యాపల్, రామాలయం వీధులలో పారిశుధ్య పనుల నిర్వహణను తనిఖీ చేశారు. అదేవిధంగా వార్డ్ నెంబర్ 18 గాంధీనగర్ ఏరియాలో, వార్డ్ నెంబర్ 14 మార్కెట్ ఏరియాలోని సింగరేణి జివిపి గార్బేజీ వర్ణ రెబుల్ పాయింట్లను తనిఖీ చేశారు. అదేవిధంగా వార్డు నెంబర్ 8 లోని మూడవ జోన్ పోచమ్మ గుడి సమీపంలోని గార్బేజి పాయింట్లను తనిఖీ చేసి, వెంటనే తొలగించాల్సిందిగా సింగరేణి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష జ్వరాలు విజృంభిస్తున్నందున పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, మేనేజర్ పి కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు బి లక్ష్మీ రాజు, ఏ రాణి, బి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు షేక్ జహీర్, విమలరాణి, ఎం రాజ్ కుమార్, పున్నమి చందర్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## జెఎన్టియూ హైదరాబాద్లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ ) అధికారి సందర్శన

**యూజీసీ మానవ వనరుల శాఖ భవిష్యత్తులో యూనివర్సిటీని మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉంది : డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాఠి**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె ఎన్ టి యూ యూనివర్సిటీని ఢిల్లీలో నుండి వచ్చిన మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాఠి అధికారి సందర్శించి, యూనివర్సిటీ క్యాంపస్లోని కాలేజీని పరిశీలించారు. పిదప యూనివర్సిటీ రెక్టార్ డా. విజయ కుమార్ రెడ్డి రిజిస్ట్రార్ డా. వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో యూనివర్సిటీ విభాగాల డైరెక్టర్లు సీనియర్ ప్రొఫెసర్లతో యూజీసీ అధికారి సమావేశమయ్యారు.ఈ సమావేశంలో, జెఎన్ టియూ యూనివర్సిటీకి యూజీసీ నుండి ఇంకా ఎలాంటి సహాయం కావాలో అడిగారు. యూజీసీ మానవ వనరుల శాఖ భవిష్యత్తులో యూనివర్సిటీని మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో, యూనివర్సిటీ రెక్టార్ యూజీసీ అధికారికి యూనివర్సిటీ లోని సౌకర్యాలు, ల్యాబ్ సౌకర్యాలు, సాంకేతిక పరిస్థితులు, టీచింగ్ సదుపాయాల గురించి వివరించారు. అంతే కాకుండా, హైదరాబాద్ జె ఎన్ టి యూ పరిధిలో గల ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలతో కూడా సమన్వయం ఉండి, విద్యా భోధనలో ప్రమాణాలు తగ్గకుండా ఉత్తమ బోధన కొనసాగించాలని సూచించారు. రిజిస్ట్రార్ , జేఎన్టీయూ కి అవసరమైన అనేక అంశాలను యూజిసి అధికారికి వివరించారు. ఈ సమావేశంలో పలువురు డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## సీతారామయ్య చిత్రపటానికి కొండ బాల నివాళి.

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



మండల పరిధిలోని నేరడ గ్రామానికి మంకెన సీతా రామయ్య చిత్రపటా నికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండ బాల కోటేశ్వర రావు నివాళులర్పించారు. కార్యక్రమం లో జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు దూసరి శ్రీరాములు ,మాజీ జిల్లా రైతు సంఘం మాజీ సభ్యులు మంకెన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అద్దె వాహనాల టెండర్ డ్రాను మరల నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి




సింగరేణి ఏరియా యజమాన్యం బుధవారం నిర్వహించిన అద్దె వాహనాల టెండర్ డ్రా ను రద్దుచేసి, నిజమైన లబ్ధిదారుల సమక్షంలోనే మరల డ్రా ను తీయాలని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మిట్టపల్లి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, భూ నిర్వాసితులు లేకుండానే బినామీలు, సింగరేణి అధికారులు డ్రా తీయడంతో అవకతవకలు జరిగాయని అనుమానాలకు తావిస్తున్నాయన్నారు. గతంలో అద్దె వాహనాలు ఉన్నవారికి మరల డ్రా పద్ధతిలో టెండర్లు వెళ్ళడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. భూ నిర్వాసితులు లేకుండా బ్రోకర్ల సమావేశంలో డ్రా తీయడంలో ఆంతర్యం ఏమిటని సింగరేణి అధికారులను ప్రశ్నించారు. వాహనాలను బ్రోకర్లు పెట్టుకొని, నిజమైన లబ్ధిదారులు మోసం చేసి, నిజమైన లబ్ధిదారులకు ఎంతో కొంత నగదు ఇచ్చి, బ్రోకర్లే ఓనర్లుగా చెలామణి అవుతున్నారని ఆరోపించారు. సింగరేణి అధికారులు ఎలాంటి విచారణ చేయకపోవడం వలన నిజమైన భూ నిర్వాసితులకు నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యవహారంపై సింగరేణి విజిలెన్స్ అధికారులతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. వెంటనే బుధవారం నిర్వహించిన అద్దె వాహనాల డ్రా ను రద్దు చేసి, నిజమైన లబ్ధిదారుల సమక్షంలో డ్రా తీయడంతో లబ్ధిదారులకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. సింగరేణి అధికారులు ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారులకు సమాచారం ఇచ్చి, వారి సమక్షంలో అద్దె వాహనాల డ్రా తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జెట్టి మల్లయ్య, జక్కనబోయిన సమేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
23-08-2024


# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పల్లి

టైమ్స్ ఆఫ్ వార్త-మోతె

కోదాడ మోతె అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్ లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో గత రెండు రోజులుగా జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క కుటుంబానికి ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నేటికీ ఏ ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదన్నారు. ఎన్నికల ముందు 6 గ్యారంటీ స్కీములను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని తెలిపారు , తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షలకు పైగా ప్రజలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రజా పంపిణీ పథకం ద్వారా పేదలందరికీ సబ్సిడీ ధరపై 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని కోరారు. పేదల చేతిలో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల పెంపుకై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేసి పెరిగిన వేతనాలపై గ్రామ సభలు,పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి పెరిగిన కూలి రేట్లు అమలు అయ్యేలా ప్రతిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు7500 రూపాయలు పింఛన్ ఇవ్వాలని కోరారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 12 కోట్ల ఉపాధి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు ములుకూరి గోపాల్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులు కడెం కుమార్, సోమపంగా జానయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య, మహిళా కూలీల కన్వీనర్ జంపాల స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి భాస్కర్, ఆరే రామకృష్ణారెడ్డి, గుండు సైదయ్య,పులసరి వెంకట ముత్యం,వనం సోమయ్య, ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య,డివైఎఫ్ఐ మండల అధ్యక్షులుబూడిద లింగయ్య, జి ఎం పి ఎస్ మండల కార్యదర్శి ఎర్ర బోయిన మల్సూర్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి సోమగాని మల్లయ్య, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి దోసపాటి శ్రీని వాస్,నాయకులు చర్లపల్లి మల్లయ్య, చాట్ల ముత్తయ్య, గుగులోతు కృష్ణ నాయకపాల్గొన్నారు.

## ఏఐటియుసిపై హెచ్ఎంఎస్ దుష్ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

గోదావరిఖనిలో జరిగిన సంఘటనపై హెచ్ఎంఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ నాయకుడు ఎండి అక్బర్ ఆలీ ఆరోపించారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గోదావరిఖనిలో జరిగిన మహిళలపై దాడి సంఘటనపై తమ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మడ్డీ ఎల్లా గౌడ్ ఇది వరకే వివరణ ఇచ్చి, బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపినప్పటికీ, హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ స్పందించలేదని తెలిపారు. ఆ సంఘటనలో పూర్తి నిజనిజాలు తెలుసుకోకుండా, కేవలం తమ ఉనికిని కాపాడుకోవడం కోసమే హెచ్ఎంఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తుందని ఆరోపించారు. గతంలో హెచ్ఎంఎస్ చేసిన అన్యాయాలు, అక్రమాలతోనే ఆ యూనియన్ తన ప్రభావాన్ని కోల్పోయిందని, ఇటీవల జరిగిన సింగరేణి ఎన్నికల్లో సింగరేణిలో ఎక్కడ హెచ్ఎంఎస్ ప్రభావం చూపలేదన్నారు. కేవలం తన ఉనికిని కాపాడడం కోసమే, దళిత మహిళపై దాడి అంటూ, ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. స్థానిక హెచ్ఎంఎస్ నాయకులు తమ నేత రియాజ్ అహ్మద్ ను తీసుకొని, ఆ సంఘటనపై గోదావరిఖనిలో బహిరంగ చర్చలో పాల్గొనాలని సూచించారు. ఏఐటీయూసీ ఎల్లప్పుడు కార్మిక వర్గ శ్రేయస్సుకు కృషి చేస్తుందని, మహిళా కార్మికుల పట్ల నిజమైన చిత్తశుద్ధి, నిబద్ధత ఏఐటియుసి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా హెచ్ఎంఎస్ నేతలు తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, యూనియన్ నాయకులు కల్వల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి కేపిహెచ్‌బి రోడ్లపై పైసలు విసిరేస్తూ రసికానందం పొందుతున్న పలువురు యువకులు

### చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి కేపిహెచ్ బి రోడ్డు నెంబర్ 1లో రద్దీగా ఉండే ప్ర దేశం లో బైక్ మీద నుండి ఆకాశంలోకి డబ్బులు విసిరేస్తూ వీడియో లు తీస్తూ ఇంస్టాగ్రామ్‌లో అప్లోడ్ చేస్తు న్న యువ కులు. పైసల కోసం రోడ్ల మీద జనాలు ఎగబడడం తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న వాహన దారులు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు..

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని పట్టణ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లు తెలిపారు. గురువారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ప్రత్యేక అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంతో పాటు, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. వర్షాల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, విషజ్వరాలు, మెదడువాపు వంటి వాటిని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిజ్ఞ, సిహెచ్ఓ కె వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారులు, ఎంపీఓ లు, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ం పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న యువకులు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



ఫోటోగ్రాఫికి సంబంధించిన విలువైన వస్తువు కనిపించకపోవడంతో ఆ వస్తువును మందమర్రి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అందించి, పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన యువకులు నిజాయితీని చాటుకున్నారు. మంచిర్యాల కి చెందిన ఫోటోగ్రాఫర్ ఆశిష్ కు ఫోటోగ్రఫీకి సంబంధించిన 35 వేల రూపాయలు విలువగల జింబాల్ కనిపించకుండా పోయింది. మేడారం సమీపంలో జింబాల్ ను గమనించిన పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన యువకులు బి తేజ, ఏ అరుణ్, ఎం రవికుమార్ లు జింబాల్ ను స్థానిక ఎస్వీఎస్ ఫోటో స్టూడియోలో మందమర్రి ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్ లకు అందజేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులు జింబాల్ ను సకాలంలో అందించి, సహకరించిన యువకులు తేజ, అరుణ్, రవికుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తాటి చెట్టు పై నుండి జాలిపడి గీత కార్మికుడికి గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటన తిరుమల గిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన దాస గాని సతయ్య గౌడ్ ఉదయం వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు పైనుంచి జారీ పడటంతో నడుము, వెన్నుపూస భాగం లో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల సహకారంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు అని తెలియజేశారు.

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు జాగ్రత్తలు వహించాలి

### బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి

టైమ్స్ఆఫ్ వార్త-వర్దన్నపేట:





ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి సూచించారు. గురువారం వర్దన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ ఆసుపత్రి వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం బాలవికాస సంస్థ ఏరియా కోఆర్డినేటర్ పిట్టల రాణి మాట్లాడుతూ.... సామాజిక స్పృహతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ శిబిరంలో 150 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు నిఖత్, ఆసుపత్రి పిఆర్వో సుభాష్, పాషా సిస్టర్స్ ప్రసన్న, కృష్ణవేణి, బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, స్వాతి, అనురాధ, చందన,తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించండి సార్లూ..

(మొదటి పేజీ తరువాయి)..

అందజేసే వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. ఫిల్టర్ బెడ్ లో పనులు చేసే 23 మంది కార్మికులకు గత ఐదు నెలలుగా ఐహెచ్ పి ఏజెన్సీ నుండి పంప్ హౌస్ లో వీధులను నిర్వర్తించే కార్మికులకు వేతనాలు అందజేయడం లేదని, ఎవరెస్ట్ ఏజెన్సీ ద్వారా పనులు చేసే కార్మికులకు గత అరు నేలల నుండి వేతనాలు చెల్లించడం లేదని ఇలాగైతే తమ కుటుంబాలు గడిపేదెలా అని వారు ప్రశ్నించారు. ప్రతినెల వేతనం అడుగుతే ఐహెచ్ పి ఏజెన్సీ కి చెందిన ఒక ఇంజనీర్ పనులు చేస్తే చేయండి లేకపోతే వెళ్లిపోవచ్చని భయాందోళనలకు గురి చేస్తున్నారని కార్మికులు ఆరోపించారు. గత కొన్ని ఏళ్లుగా మిషన్ భగీరథ ను నమ్ముకుని కార్మికులుగా పనులను నిబద్ధతతో సమయను సారం చేస్తున్నామని వివరించారు.

### స్పందించిన ఏజెన్సీ నిర్వాహకులు కార్మికుల సమక్షంలో చర్చలు...

గత రెండు రోజులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నీటి శుద్ధి కేంద్రాలలో కార్మికులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతో ఏజెన్సీ నిర్వాహకులు ఎట్టకేలకు దిగివచ్చారు. గురువారం ఇందల్వాయి మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని వారు సందర్శించి కార్మికులతో, విలేకరుల సమక్షంలో చర్చలు జరిపారు ఈ నెల చివరి నాటికి రెండు నెలల వేతనాన్ని అందజేయడం జరుగుతుందని ఇదే కాకుండా పిఎఫ్ ,ఈఎస్ఐ ,డ్రెస్సులు, టార్చ్ లైట్లు,ఐడికార్డులు ఇతరత్రా కార్మికులకు అందజేయడం జరుగుతుందని విలేకరుల ముందు ఏజెన్సీ నిర్వాహకులు మాటిచ్చారు.తమకు ప్రభుత్వం నుండి ఒక్క ఏజెన్సీకే 50కోట్ల రూపాయల పై బడి డబ్బులు రావాల్సి ఉందని, గత రెండేళ్లుగా తమకు నిధులు రాక కార్మికులకు చెల్లించడం లేదని, ఎప్పుడైనా ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన వెంటనే కార్మికులకు ప్రతినెల డబ్బులను అందజేయడం జరుగుతుందని వారన్నారు. రెండేళ్లుగా డబ్బులు రాకున్నా కార్మికులకు వేతనాల రూపంలో అప్పుడప్పుడు అందజేస్తూనే ఉన్నామని ఏజెన్సీ నిర్వాహకులు పేర్కొన్నారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న తము గత నాలుగేళ్లుగా ఇలాంటి ఇబ్బందులనే ఎదుర్కొంటు న్నామని నెలల తరబడి వేతనాలను ఇవ్వకుంటే తమ కుటుంబాల పరిస్థితి ఏంటని ఏజెన్సీ నిర్వాహకులు, విలేకర్ల ముందు కార్మికులు తమ గోడును వెల్లబోసుకున్నారు. ప్రతిసారి ఇలాగే జరుగుతుందని నిర్వాహకులు వచ్చి తమ అందజేశామని చెప్పి సమయానికి అందజేయడం లేదని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం నేరుగా వేతనాలు ఇవ్వాలి.. కార్మికులు...

టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నీటి కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటి నుండి గత కొన్నినేళ్లుగా నెలవారి వేతనాలు ఏజెన్సీ నిర్వాహకులు చెల్లించకపోవడంతో కుటుంబాలు గడపడం గగనమైందని,గత తొమ్మిది నెలల క్రితం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై గంపెడు ఆశలు ఉన్నాయని ఏజెన్సీలను తొలగించి నేరుగా ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకొని నేరుగా ప్రభుత్వమే ప్రతి నెల ఇతర ఉద్యోగులకు చెల్లించే విధంగా వేతనాలు చెల్లించి మా కార్మికుల కుటుంబాలకు అండగా నిలవాలని కార్మికులు ముఖ్యమంత్రికి ఇతర మంత్రులకు, అధికారులకు వేడుకున్నారు.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని చిరునోముల, ముష్టికుంట్ల, ఆళ్లపాడు జానకీపురం గ్రామాల్లో గురువారం హెల్త్ క్యాంప్లు నిర్వహించటం జరిగింది.గ్రామాల్లో జ్వరాలు అధికంగా ఉండడంతో ఆయా గ్రామాల్లో హెల్త్ క్యాంప్లను ఏర్పాటు చేసి ప్రజలకు మందులు ఇచ్చి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి,తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించటం జరిగింది.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు ఇంటి చుట్టూ పరిసరాలలో పరిశుభ్రత పాటించి ఇళ్లల్లో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా సూచించడం జరిగింది.ఇళ్లలో పాత టైర్ లు,పూల కుండీలు,కూలర్ లు,ఫ్రిజ్ వెనుక కంటైనర్లో నిల్వ ఉండే నీటిలో దోమలు ఎక్కువ పెరుగుతాయని, వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని తెలిపారు. వారంలో రెండుసార్లు మంగళవారం శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు జరుగుతాయి కావున సిబ్బందికి అందరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎచ్పి ప్రియాంక,సింధు,ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ

### జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు.గురువారం మండలం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల,బీసీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతీ పేద విద్యార్ధులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం గురుకులాలను ప్రవేశ పెట్టడం జరిగిందని కావున విద్యార్ధులు వీటిని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని,కేవలం బట్టీ పట్టడం కాకుండా అర్థం చేసుకునేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## బీజేపీతో దేశానికి ముప్పు

(మొదటి పేజీ తరువాయి)..

నేతలు మాట్లాడుతున్నారని రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ తాత, ముత్తాతలు దిగొచ్చినా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏం చేయలేరు. రాజీవ్ విగ్రహంపై చేయి వేస్తే ఈపు చింతపండే. ఎవడు తొలగిస్తాడో రావాలి. తారీఖు చెప్పాలి. పదేండ్ల తర్వాత ఈ సన్నాసులకు తెలంగాణ తల్లి గుర్తొచ్చింది. కనిపించే తెలంగాణ తల్లి సోనియమ్మ. ఆమె జన్మదినం డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి తెలంగాణ తల్లికి నిజమైన వారసులమని నిరూపించుకుంటాం. రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతి రోజు ప్రజలను కలుస్తున్నాం. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. ఆ సన్నాసులను నమ్ముకుని రైతులు రోడ్డెక్కొద్దు. ఈ ప్రభుత్వం ఉన్నదే ప్రజల కోసం. పదేండ్లు మిమ్మల్ని దోచుకుతిన్న ఈ బీఆర్ఎస్ దోపిడీ దొంగలను నమ్మొద్దు' అని విజ్ఞప్తి చేశారు. పదేండ్లలో వాళ్లు ఇచ్చింది ఎంతో%ూ%పది నెలల్లో కాంగ్రెస్ ఇచ్చింది ఎంతో చర్చకు సిద్ధమా? అని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీశ్‌రావు%ూ%ఇప్పుడు డ్రామాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 39 సీట్లలో తొమ్మిది కూడా మిగలవని జోస్యం చెప్పారు.

### జేపీసీ వేసేదాకా ఆందోళన ఆగదు : భట్టి

అదానీ దోచుకున్న ఆస్తులపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేసే వరకు తమ ఆందోళన ఆగదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. దేశం కోసం, దేశ ప్రజల ఆస్తులను రక్షించేందుకు ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమం ఉన్నతమైందన్నారు.

TIMES OF VARTHA (23-08-24)MAA_times of varha main (13-2).qxd 8/23/2024 6:25 AM Page 7





గ్లోబల్ ప్రాక్టీస్ ఫర్ హెల్త్, న్యూట్రిషన్ పాపులేషన్ సౌత్ ఏషియా ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి వైద్య కళాశాల ఆసుపత్రిని, తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్, అనంతరంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను సందర్శించారు. ఈ బృందంలో అప్పన్న సోమనాథన్, ప్రాక్టీస్ మేనేజర్ అజయ్ తాండన్, లీడ్ హెల్త్ ఎకనామిస్ట్ అమిత్ నాగరాజ్, సీనియర్ హెల్త్ స్పెషలిస్ట్ లక్ష్మి శ్రీపాద, టెక్నికల్ కన్సల్టెంట్ లు పాల్గొన్నారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ అందిస్తున్న రక్త పరీక్ష వివరాలు అడిగి తెలుసు కున్నారు. వీరి వెంట బి.మంజునాథ్ నాయక్, డాక్టర్ నందిత, రాష్ట్ర డయాగ్నస్టిక్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ రాజారావు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ చిన్న నాయక్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎల్ యశోద, డాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## నిరుపేద కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



రాయపర్తి మండలం చక్రు తండా, మైలారం గ్రామమాలలో నిరుపేద కుటుంబానికి చెందిన బానోత్ లక్పతి తల్లి బానోత్ జామిలి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఒక క్వింటా బియ్యము, నిత్యవసర సరుకులను గురువారం అందించారు. అనంతరం తండావాసులు అందరూ కలిసి ఓ రైతు కాడెడ్లు రూ.1,50, 000వేల రూపాయల విలువ చేసే మూడు ఎడ్లు యూరియా తిని మరణించాయని చెప్పగానే, శ్రీనివాస్ రెడ్డి ఒక రైతు బిడ్డగా వారిని ఆదుకోవాలని సహృదయంతో రూ.5000వేల రూపాయల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాదావత్ సమ్య నాయక్ కుటుంబ సభ్యులకు అందించారు. ఇలా రాయపర్తి మండల గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలలో ఎవరు ఆపదలో ఉన్నా, నేనున్నానంటూ వారికి చేయూతను అందిస్తూ, నిరుపేదల మనుషులలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంటున్న మకుటం లేని మహారాజుగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి జన హృదయాలలో చెరగని ముద్రలు వేసుకుంటూ, కీర్తి సంపదలను సంపాదించుకున్నారని తండా వాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, అశోక్, గబ్బెట బాబు, కోల సంపత్, సంధి దేవేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో రసాయన పరిశ్రమలు

# చెలగాటమాడితే సహించేది లేదు?

- దోతిగూడెం కెమికల్ కంపెనీలు వెదజల్లే రసాయనాలతో బీడు భూములుగా మారుతున్న పచ్చని పొలాలు
- పంటలు పండించే వ్యవసాయ భూముల్లో గడ్డి మొలచేది లేదు
- ప్రాణాంతక కాలుష్యాలు వెదజల్లే పరిశ్రమలు నిబంధనలను పాటించకపోతే 15 రోజులలో తాళాలు వేస్తాం?
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంగా స్పందించకపోతే కఠిన చర్యలు తప్పవు.
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి






యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దోతిగుడం, అంతమ్మగూడెం పరిధిలోని ఎనిమిది కెమికల్ కంపెనీలు నిబంధనలు విరుద్ధంగా గత కొన్ని సంవత్సరాలుగా విచ్చల విడిగా వేదజల్లేప్రాణాంతక, కలుషిత రసాయనాలతో పంట పొలాలతో పాటు భూగర్భ జలాలు కలుషితమైపోయాయని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. గురువారం పోచంపల్లి మండల పరిధిలోని 8 కెమికల్ కంపెనీలు నిబంధన విరుద్ధంగా నిర్వహించబడుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో గురువారం జిల్లా యంత్రాంగంతో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా రసాయనాల పరిశ్రమలు విచ్చల విడిగా వ్యర్థాలు, కలుషిత నీరు పంట పొలాలలో వదలడంతో పచ్చని పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని అన్నదాతలు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అంతేగాక ఆయా పరిశ్రమల పరిధిలోని గ్రామాల అన్నదాతల పంట భూములలో వేసిన వరిపంటలు బీడు భూములుగా మారటమే గాక పశువులు తినే గడ్డి కూడా మొలవడం లేదని అన్నదాతలు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలతో ఆవేదన వ్యక్తపరిచారు. ఈ మేరకు వారు సంబంధిత జిల్లా అధికారులతో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడుతున్న రసాయన పరిశ్రమలను జిల్లా యంత్రాంగంతో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గత సంవత్సరాలుగా ఈ ప్రాంత అన్నదాతలు, ప్రజలు రసాయన కంపెనీలవల్ల పడుతున్న బాధలను అడిగి తెలుసు కున్నారు. అవీరిపై కఠిన చర్యలు తీసుకొని వేరే ప్రాంతాలకు తరలించాలని ఆయా గ్రామాల అన్నదాతలు ముక్తకంఠంతో ఎంపీ, ఎమ్మెల్యేతో కోరడంతో వారు అధికార యంత్రాంగాన్ని నిలదీశారు, సంవత్సర తరబడి ఈ ప్రాంత ప్రజలు చేస్తున్న ఫిర్యాదులపై ఎందుకు సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి చర్యలు చేపట్టలేదని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులతో సంజాయిష కోరారు. ఈ ఫార్మా కంపెనీలో వారి పరిశ్రమల ద్వారా వదిలే వ్యర్థాలతో భూగర్భ జలాలు ఎంతో కాలంగా కలుషితమవుతున్నాయని, ఆ నీటితో స్నానాలు చేస్తే దురద వస్తుందని, ఊపిరితిత్తులు పాడై క్యాన్సర్ రోగ గ్రస్తులు అవుతున్నామని వారు ఎంపీ దృష్టికి తేవడంతో, ఈ మేరకు నేను పార్లమెంట్లో కేంద్ర పర్యటక శాఖ మంత్రితో ఈ రసాయన పరిశ్రమలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని కోరుకున్నట్లు ఆయన వివరించారు. అంతేకాక ఈ గ్రామాల పరిధిలోని రసాయన పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలను పాటించకపోతే 15 రోజులలో పరిశ్రమలు భూముల్లో వదులుతున్న ప్రాణాంతక రసాయనిక వ్యర్థాలు గుంతలుగా చేసి నిల్వంచి రాత్రిపూట పొలాల్లో వదులుతున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు, వాయు పొల్యూషన్, వాటర్ పొల్యూషన్, ట్రీట్మెంట్ ప్లాంట్లను సంబంధిత పరిశ్రమ ల యజమానులు ఏర్పాటు చేసుకోకపోతే కఠిన చర్యలు తీసుకోవడమే గాక పరిశ్రమల యజమానులపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడ బోమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. పరిశ్రమల అధికారులు ఇన్ని సంవత్సరాలుగా ప్రజల విన్నపాలను పక్కన పెట్టేసి భూగర్భ జలాలను కలుషితం చేసిన నేరానికి సంబంధిత అధికారులు ఏం చర్యలు చేపట్టారని నిలదీశారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా భూగర్భ జలాలను కలుషితం చేయడమే గాక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీ యజమా నులపై కఠిన చర్యలు చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ తో కోరనున్నానని ఎంపీ తెలిపారు. అన్నదాతలకు, ప్రజలకు హాని కలిగించే రసాయన కంపెనీల యజమానులు ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు. ఫార్మా కంపెనీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించబడు తున్నాయి అన్న ఆరోపణలపై విచారణ జరిపేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు జవాబుదారీగా

# మసులుకుంటేనే ప్రభుత్వాలకు మనుగడ

**సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్**

**ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీసీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ భారీ ర్యాలీ, ధర్నా**

టైమ్స్ఆఫ్ వార్త-హైదారాబాద్:




ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజలకు జవాబుదారీగా మసులుకుంటేనే ప్రభుత్వాలు మనుగడ కొనసాగించ గలవని, ఇచ్చిన హామీలను విస్మరిస్తే ప్రజలు ప్రభుత్వాలను, పాలకులను విస్మరిస్తారనే విషయాన్ని పాలకులు గుర్తుంచుకోవాలని సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. గురువారం సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందితో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. హరగోపాల్ పాల్గొని, మాట్లాడుతూ..ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలనిచ్చి, అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వాల వలే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని గుర్తు చేశారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ...గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని పేద దళిత, గిరిజన, బడుగు, బలహీన అణగారిన వర్గాల ప్రజలకు కనీసం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని దీంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, ఇళ్ల స్థలాలు, పక్క ఇండ్లు లేని అభాగ్యులు అరిగోసలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతం చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనానికి సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న, కే.జీ.రామచందర్, కే.రమ, కెచ్చల రంగారెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, వనమాల కృష్ణ, వి.ప్రభాకర్, ఆవుల వెంకటేశ్వర్లు, చంద్ర అరుణ, గడ్డం సదానందం, కే.సూర్యం, నంది రామయ్య, ఎస్.ఎల్.పద్మ, హన్మేష్, రాష్ట్ర నాయకులు సి.వై. పుల్లన్న, ఇఫ్టూ రామయ్య, కొత్తపల్లి రవి, ఆవుల అశోక్, ప్రజాసంఘాల నాయకులు కే.ఎస్.ప్రదీప్, జూపాక శ్రీను, చిర్ర సూరి, ఎస్ నాగేశ్వరరావు, పెద్దింటి రామకృష్ణ, బి.నరసింహారావు, సాయి, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఐదు విడతల కరువు భత్యం వెంటనే విడుదల చెయ్యాలి

**యాభై శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించాలి**

**పిఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ గఫార్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఐదు డిఏలను విడుదల చేస్తూ యాభై శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించాలనీ పిఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల శాఖ ఆధ్వర్యములో ప్రోగ్రసివ్ రికాగనైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం ప్రాథమిక సభ్యత్వం నమోదు సందర్భముగా భాగంగా గురువారం చెన్నారం, నల్లబెల్లి, ఉప్పరపల్లి, కట్రియాల, ఇల్లందలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భముగా జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ.... పెండింగ్ లో ఉన్న కరువు బత్యాలను వెంటనే విడుదల చేయాలనీ, 50 శాతం ఫిట్మెంట్ తో వేతన సవరణ చేయాలనీ డిమాండ్ చేసారు. అంతే కాకుండా పెండింగ్ లో ఉన్న జీపీఫ్ టిఎస్ జిఎల్ఐ ఉపసంహారణలకు సంబందించిన బకాయిలు, మెడికల్ రీ ఇంబర్స్మెంట్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమములో పిఆర్ టియు వర్ధన్నపేట మండల అధ్యక్షులు నిమ్మ మనుజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, జిల్లాభాధ్యులు సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

